**విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము**

**పత్రికా ప్రకటన** **తేది.10.08-2018.**

## <u>వాకింగ్ వెళ్ళుతున్న వ్యక్తిని ఢీకొట్టిన కేసులో స్కూల్ బస్సు డ్రైవర్‌కు జైలు శిక్ష మరియు జరిమాన</u>

విజయవాడ నగర పోలీస్ కమీషనరేట్‌లోని కంకిపాడు పోలీస్‌స్టేషన్ పరిధిలో నమోదైన **క్రైం.నెం.220/2013, సెక్షన్ 304-ఎ, 337, 134-(ఎ)(బి) ఐ.పి.సి** కేసులో నిందితుడైన విజయవాడ, పెనమలూరు, వణుకూరుకు చెందిన దివి సుబ్బా రావు(65)కు ది.10.08.2018న 6వ మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ కోర్టులో నేరం ఋజువైనందున నిందితునికి సంవత్సరం జైలు శిక్ష మరియు రూ.3,500/లు జరిమాని విధిస్తూ తీర్పునివ్వడం జరిగింది.

ఈ కేసుకు సంబంధించి ఫిర్యాదు రాదుడైన విజయవాడ, మద్దూరు గ్రామానికి చెందిన వల్లభుని గోపాల కృష్ణ ప్రసాద్(40), ది.20.08.2013వ తేది సాయంత్రం 6.15 గంటల సమయంలో మద్దూరు నుండి కాసరనేని వారి పాలెం వరకు తన స్నేహితుడు అయిన నాగిడి వెంకట దర్మా రావు, చిప్పల రామదాసు కలసి వాకింగ్ చేస్తుండగా తిరిగి కాసరనేనివారి పాలెం నుండి మద్దూరు వస్తుండగా వారికి వెనుక వైపున వస్తున్న చైతన్య స్కూలు బస్సు ఎపి16టిబి7183 నెంబరు గల బస్సును నడుపుతున్న పై నిందితుడు అతి వేగంగా అజాగ్రత్తగా బస్సును నడిపి వాకింగ్ చేస్తున్న నాగిడి వెంకట దర్మా రావు, చిప్పల రామదాసులను గ్రుద్దగా వారిద్దరు బలమైన గాయలు అవ్వగా వారిద్దరిని వెంటనే చుట్టు ప్రక్కల వారి సహాయంతో 108 అంబులెన్స్‌లో ఫిర్యాది టైమ్ హాస్పటల్‌లో జాయిన్ చేయగా వారిద్దరు చికిత్స పొందుతూ వారిలో నాగిడి వెంకట దర్మారావు గారు మృతి చెందడం జరగడం జరిగింది. ఈ ప్రమాదంపై వల్లభుని గోపాల కృష్ణ ప్రసాద్(40) ఇచ్చిన ఫిర్యాదు మేరకు కంకిపాడు పోలీస్‌స్టేషన్ ఎస్.ఐ శ్రీ గుణరామ్ గారు కేసు నమోదుచేసి దార్యప్తుచేయడం జరిగింది.

దర్యాప్తులో భాగంగా నిందితుడైన విజయవాడ, పెనమలూరు, వణుకూరుకు చెందిన దివి సుబ్బా రావు(65)పై కేసు నిరూపించ బడటంతో, ఈ కేసులో ప్రాసిక్యూషన్ తరుపున శ్రీ పి.శ్రీకృష్ణ గారు, సి.యమ్.ఎస్ ఇన్‌స్పెక్టర్ శ్రీ జి.శ్రీనివాస్ గారి పరివేక్షణలో, 8 మంది సాక్షులను విచారించి ముద్దాయిపై నేరం ఋజువైనందున, 6వ మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ కోర్టు జడ్జి శ్రీమతి బి.పద్మ గారు, ఈ రోజు అనగా ది.10.08.2018న నిందితునకు సంవత్సరం జైలు శిక్ష మరియు రూ.3,500 జరిమానా విధించడం జరిగింది.

---xx---